క్లుప్తంగా

రోడ్డుకు మరమ్మతులు



రోడ్డుపై గోతులు పూడ్చిన దృశ్యం

కాశీబుగ్గ: కాశీబుగ్గ రైల్వేఫ్లెటైవర్ వంతెన పనులు నిలిచిపోవడంతో చినబాడాం రహదారి నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటోంది. అయితే ఈ అప్రోచ్ రోడ్డు వర్షానిపాడై గోతుల మయంగా మారింది. ఈ విషయమై ఇటీవల సాక్షిలో కథనం ప్రచురితం కావడంతో అధికారులు స్పందించారు. తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. దీంతో వాహనచోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తప్పిన పెను ప్రమాదం


ఒరిగిన లారీ

కాశీబుగ్గ: మందస మండలం కొత్తపల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం ఓ లారీ అదుపుతప్పి వరద కాలువలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించడంతో పెను ప్రమాదం తప్పింది. విషయం తెలుసుకున్న నేషనల్ హైవే సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సహాయంతో వాహనాన్ని సురక్షిత ప్రాంతానికి తరలించారు.

చీడపురుగుల నివారణకు 'పొలంబడి'


పొలంబడి నిర్వహిస్తున్న ఏఓ గోవిందరావు

కోటబొమ్మాళి: హరిశ్చంద్రపురం గ్రామంలో వరిపైరులో చీడపురుగుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయాధికారి ఎస్.గోవిందరావు శుక్రవారం పొలంబడి నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు వరి పైరుకు తెగుళ్లు ఆశించే అవకాశమున్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో వీఏఏ రామకృష్ణ పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి పరామర్శ


పరామర్శిస్తున్న ఎంపీపీ, నేతలు

కంచిలి: మండలంలోని తలతంపర సచివాలయం మజ్జిపుట్టుగ గ్రామానికి చెందిన సుమతి సాహు(47) అనారోగ్యం కారణంగా ఇటీవల మృతిచెందారు. ఈమె కుటుంబాన్ని ఎంపీపీ పైల దేవదాస్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయనతోపాటు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వి.మృత్యుంజయరావు, జె.సి.ఎస్.కన్వీనర్ కె.సురేష్, సర్పంచ్ డాక్టర్ జగబంధు, ఎంపీటీసీ సభ్యుడు బృందావన్, లడ్డుకేశవ పాత్రో, దొండపాణి, మోహన్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

టెక్కలి రూరల్: మండలంలోని మేఘవరం పంచాయతీ నువ్వుగడ్డి గ్రామానికి చెందిన నువ్వుగడ్డి సాయమ్మ(55) అనే గిరిజన మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. భర్త మల్లేష్‌తో కలసి గ్రామ సమీప కొండపైకి ఈ నెల 11న వెళ్లితన సాయమ్మ ప్రమాదవశాత్తు జారిపడటంతో తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించగా మెరుగైన విశాఖ కేజీహెచ్‌లో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. మృతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

గృహ నిర్మాణాలు వేగవంతం


మామిడిమెట్టులో ఇళ్లను పరిశీలిస్తున్న అధికారులు

పలాస : మండల ప్రత్యేక అధికారి బి.రమణ మూర్తి శుక్రవారం గృహనిర్మాణ సంస్థ అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం మామిడిమెట్టులో నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. కార్యక్రమంలో పలాస ఎంపీడీఓ ఎన్.రమేష్‌నాయుడు, పంచాయతీ విస్తరణాధికారి మెట్ట వైకుంఠరావు, హౌసింగ్ ఏఈ, కార్యదర్శులు పాల్గొన్నారు.

పశువుల అక్రమ తరలింపు

కాశీబుగ్గ: సున్నాదేవి జాతీయ రహదారి వద్ద పోలీసులు గేదెల అక్రమ రవాణాను అడ్డుకున్నారు. బొలేరో పికప్ వ్యాన్‌లో గేదెలను తరలిస్తుండగా తనిఖీల్లో పట్టుకున్నారు. సుమారు పది గేదెలను కబేళాకు తరలిస్తున్నట్లు గుర్తించారు. కంచిలి మండలం జాడుపూడి నుంచి తరలిస్తున్న గేదెలను స్వాధీనం చేసుకుని ఆవాల ఉమామహేశ్వరరావు, ఆదాడ సూర్యనారాయణలను అదుపులోకి తీసుకున్నారు.

మేమెలా బతకాలి..!

- టెక్కలిలో ఫుట్‌పాత్ వ్యాపారుల నిరసన
- దుకాణాలు తొలగించడంతో జీవనోపాధి కరువైందని ఆవేదన
- ప్రత్యామ్నాయం కల్పించాలని డిమాండ్


టెక్కలి పంచాయతీ కార్యాలయం వద్ద ప్లకార్డులతో నిరసన చేస్తున్న బాధిత దుకాణదారులు

టెక్కలి: టెక్కలి మేజర్ పంచాయతీ పరిధిలో వైఎస్సార్ జంక్షన్ సమీపంలో నిరుపేద కుటుంబాలకు చెందిన ఫుట్‌పాత్ వ్యాపారాలను ఇటీవల తొలగించారు. కాలువల ఆక్రమణల పేరిట దుకాణాలు తొలగించడం బాధితుల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ఈ మేరకు శుక్రవారం బాధిత దుకాణదారులు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం టెక్కలి పంచాయతీ కార్యాలయం ఎదుట నిరసన చేశారు. తక్షణమే ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబాలకు చెందిన తామంతా ఫుట్‌పాత్ వ్యాపారాలపై జీవనం సాగిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు అభివృద్ధి పేరుతో షాపులు తొలగించడంతో రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే తమకు ప్రత్యామ్నాయం కల్పించాలని ప్లకార్డులతో నిరసన తెలిపారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఎన్.షణ్ముఖరావు, ఎ.షణ్ముఖరావు, కె.ఎల్లయ్య, బాధితులు సీతమ్మ, మాధరావు, కామేశ్వర్రావు, చిన్నమ్మ, సూర్యనారాయణ, మిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయం కల్పించాలి


ఎన్నో ఏళ్లుగా రోడ్డు పక్కనే ఫుట్‌పాత్ దుకాణం పెట్టుకుని జీవనం సాగిస్తుండేవాళ్లం. హఠాత్తుగా దుకాణాలు తీసేశారు. ఇప్పుడు మా పరిస్థితి దయనీయంగా మారింది. మాకు ప్రత్యామ్నాయంగా ఉపాధి కల్పించాలి.
–దండాసి కామేశ్వరి, టెక్కలి

జీవనోపాధి కోల్పోయాం


వైఎస్సార్ జంక్షన్‌లో రోడ్డుకు ఒక వైపు ఫుట్‌పాత్‌పై కూరగాయల వ్యాపారంతో ఇంటిల్లిపాది జీవనోపాధి సాగించేవాళ్లం. ఇప్పుడు దుకాణాలు తీసేయడంతో నడిరోడ్డున పడ్డాం. అధికారులు ఆలోచించి మాకు ప్రత్యామ్నాయం కల్పించాలి.
– తోట సీతమ్మ, బాధితురాలు, టెక్కలి

కక్ష సాధింపు తగదు..


ఫుట్‌పాత్‌లపై చిరు వ్యాపారాలు చేసుకుంటున్న నిరుపే లపై పాలకులు ఎందుకింత కక్ష సాధిస్తున్నారు. భారీ దుకాణాల నిర్వాహణ భారం తట్టుకోలేక ఫుట్‌పాత్‌లపై వీరంతా జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా ఉపాధి స్థలాన్ని చూపించాలి.
– ఎన్.షణ్ముఖరావు, ప్రజా సంఘాల నాయకుడు, టెక్కలి

ఏచూరి మృతి లౌకిక ఉద్యమాలకు తీరని లోటు


మందస బస్టాండ్ వద్ద సీతారాం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలాశీలు

సోంపేట: సీపీఎం సీనియర్ నేత సీతారాం ఏచూరి మృతి కమ్యూనిస్టు, లౌకిక ఉద్యమాలకు తీరని లోటు అని పార్టీ మండల కార్యదర్శి సంగారు లక్ష్మీనారాయణ అన్నారు. సోంపేటలోని చౌడేశ్వరి కల్యాణ మండపంలో శుక్రవారం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దుంపల కృష్ణారావు, కె.గోపీనాథ్, పొందర చిరంజీవి, నెయ్యిల విజయకుమార్, దానేశ్వరి, హైమావతి, సరోజని పాల్గొన్నారు.

టెక్కలి: టెక్కలి సీఐటీయూ కార్యాలయం ఆవరణలో సీతారాం ఏచూరి సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్.ఈశ్వరరావు, కె.ఎల్లయ్య, యు.లక్ష్మణరావు, దుర్గాప్రసాద్, మల్లేశ్వరరావు, నారాయణరావు, వైకుంఠరావు, దాలయ్య, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

కాశీబుగ్గ: కాశీబుగ్గ సీఐటీయూ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి నెయ్యిల గణపతి అధ్యక్షతన ఏచూరి సంతాప సభ నిర్వహించారు. కార్యక్రమంలో టి.అజయ్‌కుమార్, ఎం.లావణ్య, సింహాద్రి ఢిల్లేశ్వరి, జన్ని భాగ్యలక్ష్మి, భాస్కరరావు, పాల్గొన్నారు. మందస బస్టాండ్ వద్ద హమాలీలు, కలాశీలు, కూలీలు సంతాపం వ్యక్తం చేశారు.

అరాచకాలను కలిసికట్టుగా ఎదుర్కొందాం


కృష్ణదాస్‌కు స్వాగతం పలుకుతున్న పేరాడ తిలక్, నాయకులు

నందిగాం: అధికార పార్టీ నాయకులు గ్రామాల్లో చేస్తున్న ఆరాచకాలపై చర్చించి కలిసికట్టుగా ఎదుర్కోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పార్టీ శ్రేణులకు సూచించారు. ఇచ్ఛాపురంలో ఓ ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్తున్న కృష్ణదాస్‌ను నందిగాం వద్ద టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ ఆధ్వర్యంలో కార్యకర్తలు కలిశారు. నందిగాం పార్టీ కార్యాలయం వద్ద స్వాగతం పలికిన అనంతరం మండలంలోని సమస్యలను తిలక్ దాసన్నకు తెలియజేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావు, లవునిపల్లి ధనరాజ్, చిన్ని జోగారావు, కణితి నారాయణ మూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సేంద్రియ వ్యవసాయంతోనే ప్రయోజనం


వరి దుబ్బులు, పిలకలు లెక్కిస్తున్న వ్యవసాయ సిబ్బంది

కంచిలి: సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేస్తే ఖర్చులు ఆదా అయ్యి మంచి దిగుబడులు వస్తాయని మండల వ్యవసాయాధికారి బి.ధనుంజయ అన్నారు. అంపురం గ్రామంలో గ్యాప్ పొలంబడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సేంద్రియ పద్ధతిలో పండించిన వరి పంటలో వరి దుబ్బుల సంఖ్య 28 ఉన్నాయని, దుబ్బులో పిలకల సంఖ్య 35 ఉన్నాయని, ఇక రసాయన ఎరువులతో పండించిన వరిలో 30 దుబ్బులలో పిలక సంఖ్య 24 చొప్పున ఉన్నాయని క్షేత్రస్థాయిలో వివరించారు. నీమాస్త్రం మందును స్ప్రేయింగ్ చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వీఏఏలు గణేష్, మౌనిక, మండల యాంకర్ టి.శివానందం, ఐసీఆర్పీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని వినతి


డీఈకి వినతిపత్రం అందిస్తున్న 20వ వార్డు ప్రజలు

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డు ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద 22/77 సర్వే నంబర్‌లో ప్రభుత్వ పోరంబోకు స్థలం ఉందని, కొందరు 20 రోజుల కిందట ఆక్రమించి పునాదులు వేశారని స్థానికులు మున్సిపల్ కార్యాలయంలో డీఈ కనక రాజుకు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఆక్రమణలు అడ్డుకోవాలని కోరారు. కార్యక్రమంలో అంబటి ఆనందరావు, పల్లేటి రాజారావు, వెంకటరమణ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడి సాయం అందించాలి


వినతిపత్రం అందజేస్తున్న రైతాంగ కమిటీ ప్రతినిధులు

పలాస : ఎన్నికల హామీ మేరకు రైతులకు వ్యవసాయ పెట్టుబడి కింద తక్షణమే రూ.20వేలు సాయం అందజేయాలని రైతు సంఘాల ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శుక్రవారం పలాస మండలం మాకన్నపల్లి గ్రామ సచివాలయంలో రైతాంగ కమిటీ ప్రతినిధులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో జేడి రైతాంగ కమిటీ జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్, రాపాక రుద్రయ్య, చిన్నారావు, తేజేశ్వరరావు, జుత్తు కిషోర్, నాగు, మల్లేన జీవనరావు, తెప్పల కూర్మారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యతకు ప్రతీక హిందీ


హిందీ 'అ' ఆకృతిలో కూర్చున్న బోరుభద్ర ఉన్నత పాఠశాల విద్యార్థులు


హిందీ 'అఆ' ఆకృతిలో కొళిగాం విద్యార్థుల ప్రదర్శన

సంతబొమ్మాళి: బహుళ భాషలు గల భారత దేశంలో ప్రజలందరినీ ఏకతాటి పైకి తెచ్చి జాతీయ సమైక్యతకు ప్రతీకగా హిందీ భాష నిలిచిందని బోరుభద్ర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.రామకృష్ణ అన్నారు. హిందీ పండిట్లు దేవగుప్తపు ఉమాదేవి, బాదిరెడ్డి నాగమణిల ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ హిందీ దినోత్సవం నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ, పద్య పఠన, గద్య పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఉపాధ్యాయులు టి.లోకేశ్వరరావు, డి.ఉపాశంకర్, వెంకటరెడ్డి, కె.త్రినాథ రావు, బాడాన రాజు, డి.ఉమాదేవి, కె.రమణమ్మ, విజయలక్ష్మి, బి.నాగమణి, తవిటిరెడ్డి, రజని పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం రూరల్: రాజభాషకు జేజేలు పలుకుదామని కొళిగాం ఉన్నత పాఠశాల హెచ్ఎం, హిందీ భాషోపాధ్యాయుడు నరేంద్రనాథ్ పట్నాయక్ అన్నారు. శనివారం హిందీ దివస్ సందర్భంగాలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హిందీ భాషోపాధ్యాయుడు నీలకంఠంను సత్కరించారు.

కవిటి: జాతీయస్థాయిలో హిందీభాష ఔన్నత్యాన్ని గుర్తించాలని బి.గొనసపుట్టుగ హైస్కూల్ హెచ్ఎం బి.బాబూరావు అన్నారు. హిందీ దివస్ సందర్భంగా హిందీ టీచర్ జానకిని సత్కరించారు.


కాశీబుగ్గ: అక్షరరూపంలో సొండిపూడి చిన్నారుల ప్రదర్శన

కాశీబుగ్గ: మందస మండలం సొండిపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అ అక్షరం ఆకృతిలో కూర్చొని హిందీఘనత చాటారు. ప్రధానోపాధ్యాయుడు బి.ఎస్.సాల్మన్, హిందీ ఉపాధ్యాయులు వెంకటరమణ, తులసీదాస్, అప్పారావు, కరుణాకర్, నారాయణరావు, చంటి బాబు, జోష్న, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.


ఈదుపురంలో నీలకంఠంను సత్కరిస్తున్న సిబ్బంది


బిగొనసపుట్టుగలో హిందీ టీచర్ జానకికి సత్కారం

జాతీయ భాషను గౌరవించాలి

పలాస: బ్రాహ్మణతర్లా హైస్కూల్లో హిందీ దివస్ నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎస్వీ రమణ, ఉపాధ్యాయులు చిన్నారావు, వి.విష్ణాచారి, కొయ్యల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వరద బాధితులకు సాయం


ఎమ్మెల్యే శిరీషకు చెక్ ఇస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

కాశీబుగ్గ: విజయవాడ వరద బాధితుల సహాయార్థం లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస కాజూలాండ్ ప్రతినిధులు రూ.70 వేలు సమకూర్చారు. ఈ మేరకు చెక్‌ను పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషకు శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు పల్లేటి రాజారావు, సెక్రటరీ పెంట శివకుమార్, కోశాధికారి వడ్డీ రామచంద్రమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: విజయవాడ వరద బాధితుల కోసం ఇచ్ఛాపురంలోని జ్ఞానభారతి పాఠశాల విద్యార్థులు విరాళాలు సేకరించారు. ఈ మొత్తాన్ని పాఠశాల సీఈఓ జోహార్‌ఖాన్ ద్వారా పంపించారు. కార్యక్రమంలో ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, అలీమ్‌ఖాన్, రషీదాసుల్తానా, ఐబిపండా పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు


ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడు

కాశీబుగ్గ: పలాస మండలం నీలావతి జాతీయ రహదారి కూడలి సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడికి గాయాలయ్యాయి విషయం తెలుసుకున్న 1033 నేషనల్ హైవే అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని వైద్యసేవలు అందించారు. అనంతరం బాధితుడిని మెరుగైన చికిత్స నిమిత్తం పలాస ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి తరలించారు.

కోటబొమ్మాళి ఎస్ఐగా సత్యనారాయణ


కోటబొమ్మాళి: కోటబొమ్మాళి ఎస్ఐగా వి.సత్యనారాయణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన పోలాకి ఎస్ఐగా పనిచేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సిబ్బంది స్వాగతం పలికారు. అనంతరం కొత్తమ్మతల్లిని ఎస్ఐ దర్శించుకున్నారు.

నౌపడ ఎస్సైగా నారాయణస్వామి


సంతబొమ్మాళి: నౌపడ పోలీస్ స్టేషన్ ఎస్ఐగా జి.నారాయణ స్వామి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా స్టేషన్ సిబ్బంది సాదర స్వాగతం పలికారు. ఇక్కడ పనిచేసిన ఎస్ఐ కిషోర్‌వర్మను శ్రీకాకుళం వీఆర్‌కు పంపించారు.

రూ.44 వేలు పలికిన లడ్డు

టెక్కలి: మండలంలోని తిర్లంగి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి లడ్డు వేలం నిర్వహించారు. గ్రామానికి చెందిన నారం నారాయణరావు రూ.44 వేలకు లడ్డూను కైవసం చేసుకున్నారు. అంతకుముందు మండపం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

లేబరుకాలనీలో కొట్లాట

కాశీబుగ్గ: మున్సిపాలిటీ పరిధిలోని లేబరుకాలనీలో శుక్రవారం రాత్రి కొట్లాట చోటుచేసుకుంది. చిన్నారులు ఏర్పాటు చేసిన వినాయకుడి ప్రతిమ వద్ద వివాదం జరగడంతో ఏదుర రవి, ప్రభావతి దంపతులపై దూపాన కృష్ణ, తేజలు దాడిచేశారు. ఈ మేరకు బాధితులు కాశీబుగ్గ పోలీసులను ఆశ్రయించగా సీఐ మోహనరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఇచ్ఛాపురం రూరల్: మండపల్లి పంచాయతీ భావనీపురం అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషకాహార మాసోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ఇచ్ఛాపురం రూరల్ ఐసీడీ ఎస్ సీడీపీఓ పురాణం నాగరాణి, జనసేన సమన్వయకర్త దాసరి రాజు, సూపర్‌వైజర్లు నీలవేణి, పుష్ప, పల్లవి, కార్యకర్త బర్రి నరసమ్మ పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: 1వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో పౌష్టికాహార మాసోత్సవం నిర్వహించారు. కౌన్సిలర్ సుగ్గు ప్రేమ్‌కుమార్ హాజరై బాలింతలకు, గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో చాట్ల తిరుపతి, మహిళా పోలీస్ సూర్యకుమారి, సిబ్బంది సుబ్బలక్ష్మి, త్రివేణి పాల్గొన్నారు.

కాశీబుగ్గ: టెక్కలిపట్నం సెక్టార్ సూపర్‌వైజర్ దానమ్మ ఆధ్వర్యంలో పద్మనాభపురంలో పోషణ పోషకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సోమేశ్వరరావు, నరసింహులు, పాపారావు, నోములరావు, దుర్యోధన, అంగన్‌వాడీ కార్యకర్త అరుణకుమారి, హెచ్ఎం శ్రావణి నాయక్, పద్మావతి, జానకమ్మ, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

పార్వతీ తనయా గణపతి దేవా..!


బలియాపుట్టుగ కాలనీలో సామూహిక కుంకుమార్చనలు

నందిగాం: మండలంలోని కాపుతెంబూరులో వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ టెక్కలి నియోజకవర్గ ఇన్‌చార్జి పేరాడ తిలక్ పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆయనతో పాటు ఎంపీపీ శ్రీరామమూర్తి, చిన్ని జోగారావు, తమిరె ఫాల్గుణరావు, పోలాకి మోహనరావు, పోలాకి చిరంజీవులు, కణితి నారాయణమూర్తి, కారగ్గి బాబూరావు, అసపన్న గణపతి పాల్గొన్నారు.

సోంపేట: సోంపేట పట్టణంలోని జలంతర ఎస్సీ వీధిలో వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజలు, భజనలు నిర్వహించారు.

కంచిలి: బలియాపుట్టుగ కాలనీలోని లైబ్రరీ గ్రౌండ్ వద్ద ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద సామూహిక కుంకుమార్చనలు నిర్వహించారు. పూజా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

నందిగాం: మండల కేంద్రమైన నందిగాం కారిగుడ్డి వీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద పురోహితులు మేడేపల్లి రమేష్‌శర్మ పర్యవేక్షణలో మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఎగువ కాలనీ, ఎస్సీ కాలనీ వినాయక మండపాల వద్ద అన్నదానం చేపట్టారు.

వజ్రపుకొత్తూరు: గోవిందపురం పల్లివీధిలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద అన్నదానం నిర్వహించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.

టెక్కలి రూరల్: టెక్కలి శ్రీనివాసనగర్‌లో డి.జె. యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు.


కాపుతెంబూరులో వినాయకున్ని దర్శించుకుంటున్న పేరాడ తిలక్


నందిగాంలో సామూహిక కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


టెక్కలి శ్రీనివాసనగర్‌లో కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు


గోవిందపురం పల్లివీధిలో అన్నదానం


జలంతర ఎస్సీ వీధిలో పూజలు అందుకుంటున్న వినాయకుడు